మంగళవారం 09 జులై2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## డాక్టర్ కొండేరు రాకేష్ వంజరిని అభినందించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 8:** ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇటీవల జర్నలిజంలో డాక్టరేట్ పట్టా పొందిన బాగ్ అంబర్ పేట తురాబ్ నగర్ కు చెందిన తెలంగాణ ఉద్యమ విద్యార్థి నేత కొండేరు రాకేష్ వంజరిని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. నేటి యువత రాకేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు బీజేసీ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ ఉన్నారు.






ఈ నెల 18 నుంచి డీఎస్సీ పరీక్షలు యథాతథం: తెలంగాణ విద్యాశాఖ...

2లో




కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం.. రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్..

2లో



రష్యా పర్యటనలో ప్రధాని మోదీ...పుతిన్ ప్రత్యేక విందు..

3లో




పూరీ బీచ్?లో వాకింగ్ చేసిన రాష్ట్రపతి ముర్ము.. కీలక సందేశం..!

3లో

## రాష్ట్రంలో 35 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

## ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ సర్కార్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** తెలంగాణలో పలు కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఆ పార్టీ నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే, దీనికి సంబంధించిన జీవోను మార్చి 15నే సర్కారు విడుదల చేయగా.. ఎన్నికల కోడ్ దృష్ట్యా పదవుల భర్తీలో జాప్యం జరిగింది. ఎన్నికల ముగియడంతో నామినేటెడ్ పదవుల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. తాజాగా, ఛైర్మన్ల నియామకపు ఉత్తర్వులు మళ్లీ విడుదల చేశారు. మొత్తం 35 మంది ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది.



### కార్పొరేషన్ల ఛైర్మన్లు వీరే..

టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్‌గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మలా జగ్గారెడ్డి నియమితులయ్యారు.
విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా అన్వేష్ రెడ్డి
ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి
ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కాసుల బాలరాజు
రాష్ట్ర సహకారం సంఘం ఛైర్మన్‌గా మోహన్ రెడ్డి
గోదాంల సంస్థ ఛైర్మన్‌గా నాగేశ్వరరావు
ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్
మత్స్య సహకార సమాఖ్య ఛైర్మన్‌గా మెట్టు సాయికుమార్
గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌గా రియాజ్
అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా పొదెం వీరయ్య
ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా కాల్వ సుజాత
పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా గురునాథ్ రెడ్డి
సెట్ విన్ ఛైర్మన్‌గా గిరిధర్ రెడ్డి
కనీస వేతనాల సలహా బోర్డు ఛైర్మన్‌గా జనక్ ప్రసాద్
హస్త కళల అభివృద్ధి ఛైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ
నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా విజయ్ బాబు
ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా అనిల్ ఎర్రవాత్
వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ ఛైర్ పర్సన్‌గా ప్రకాశ్ రెడ్డి
సాంకేతిక సేవల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా మన్నె సతీష్ కుమార్
పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా చల్లా నరసింహారెడ్డి
శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కె.నరేందర్ రెడ్డి
కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా వెంకట్రామిరెడ్డి
రహదారి అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా మల్ రెడ్డి రామిరెడ్డి
తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్‌గా ఎం.ఎ.ఫహీమ్
మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్ పర్సన్‌గా శోభారాణి
స్పోర్ట్ అథారిటీ ఛైర్మన్‌గా శివసేనారెడ్డి
వికలాంగుల కార్పొరేషన్ ఛైర్ పర్సన్‌గా ఎం.వీరయ్య
సంగీత నాట్య అకాడమీ ఛైర్ పర్సన్‌గా అలేఖ్య పుంజాల
ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్.ప్రీతం
ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బెల్లయ్య నాయక్
బీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూతి శ్రీకాంత్
గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్‌గా కె.తిరుపతి
మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎం.ఎ.జబ్బార్
వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జైపాల్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్ల ఛైర్మన్లుగా ఒకటి, రెండు రోజుల్లో వీరు బాధ్యతలు చేపట్టనున్నారు. వీరు నియామక తేదీ నుంచి రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు.

## తెలుగు రాష్ట్రాల్లో వైఎస్ అభిమానులకు కొదవలేదు : సీఎం రేవంత్‌రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 8:** తెలుగు రాష్ట్రాల్లో వైఎస్ అభిమానులకు కొదవలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వైఎస్‌ను తామంతా కుటుంబసభ్యుడిలా భావిస్తామని తెలిపారు. ఎన్ని ఏళ్లు గడిచినా వైఎస్‌ను మరిచిపోలేమన్న రేవంత్‌రెడ్డి, 2007లో వైఎస్ ముందు అనేక విషయాలు ప్రస్తావించానని గుర్తు చేసుకున్నారు. మండలిలో మాట్లాడినప్పుడు వైఎస్ తనను ప్రోత్సహించేవారన్నారు. కొత్త సభ్యుల మాటలు కూడా వినాలని వైఎస్ చెప్పేవారని, ప్రతిపక్ష సభ్యుల విషయంలోనూ ఉదారంగా ఉండేవారని కొనియాడారు. కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు వైఎస్ ప్రయత్నించేవారన్నారు. చేవెళ్ల-ఇచ్ఛాపురం పాదయాత్రతో 2004లో వైఎస్ అధికారంలోకి వచ్చారన్న రేవంత్, ఏ పదవీ రాకున్నా కూడా వైఎస్ పార్టీని వదల్లేదని తెలిపారు.ఈ రాష్ట్రంలో వైఎస్ షర్మిలమ్మ అలుపెరగని పోరాటం చేస్తున్నారని, 1999లో వైఎస్ పోషించిన పాత్రను షర్మిల ఇప్పుడు పోషిస్తుందని ప్రశంసించారు. ఏపీలో ప్రతిపక్షమే లేదన్న రేవంత్‌రెడ్డి, బాబు, జగన్, పవన్ అందరూ పాలకపక్షమే అని విమర్శించారు. ఏపీలో ప్రతిపక్ష నేత పాత్ర షర్మిల పోషిస్తున్నారని అన్నారు. వైఎస్ జయంతి సభకు వెళ్లాలని కాంగ్రెస్? అగ్రనేతలు రాహుల్, మల్లికార్జున ఖర్గే తనను కోరారన్న రేవంత్, అనివార్య కారణాల వల్ల ఖర్గే ఈ సభకు రాలేకపోయారని తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి సి.కె.కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీసీసీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి సభ నిర్వహించారు. వైఎస్ఆర్ జయంతిలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి పాల్గొన్నారు. వారితో పాటు మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, పొన్నం, కొండా సురేఖ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తతితరులు పాల్గొన్నారు.

## బాగ్ అంబర్ పేటలో ఎమ్మెల్యే కాలేరు పాదయాత్ర... సమస్యలపై ఆరా



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 8:** బాగ్ అంబర్ పేట డివిజన్ లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాదయాత్ర చేశారు. స్థానిక సమస్యలపై ఆయన ఆరా తీశారు.సోమవారం డివిజన్ లోని పోచమ్మ బస్తీ , కురుమ బస్తీ తదితర ప్రాంతాల్లో సోమవారం లోకల్ కార్పొరేటర్ బి.పద్మావెంకట్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాదయాత్ర నిర్వహించారు. స్థానికుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఏమైనా సమస్యలున్నాయా అంటూ పలకరించారు. అక్కడ దెబ్బందిన్న సీసీ రోడ్డును పరిశీలించి వెంటనే ప్యాచ్ వర్క్ చేయడంతో పాటు మంచినీటి సరఫరాలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ వో హేమ లత, ఎలక్ట్రిసిటీ ఏఈ సౌమ్య, జీహెచ్ఎంసి డీఈ ప్రవీణ్ , వర్క్ ఇన్ స్పెక్టర్ రవి, వాటర్ వర్క్స్ అధికారి మజీద్ , డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ చంద్రమోహన్ , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పాదయాత్ర ...బీఆర్ఎస్ నెక్స్ట్ ప్లాన్ ఏందంటే ..?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** భారత రాష్ట్ర సమితిని మరోసారి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయన పాదయాత్ర చేస్తారనే ప్రచారం జరుగుతోంది. త్వరలో తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలను కలుపుతూ కేటీఆర్ పాదయాత్ర చేస్తారని సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు. ప్రస్తుతం ఓటమి బాధలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. కొంత మంది పార్టీలు వదిలి వెళ్లిపోతున్నారు. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ కు భారీ యాక్టివిటీ ఉండాలని.. కీలక నేతలు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలన్న అభిప్రాయం ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.

### తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పాదయాత్ర ఓ ట్రెండ్

ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు పాదయాత్ర పెద్ద అస్త్రం . ప్రతి సారి ఎన్నికల సీజన్ కు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక నేతలు పాదయాత్రలు చేస్తూనే ఉన్నారు. వైఎస్ రాజశేకర్ రెడ్డి, చంద్రబాబు, జగన్, షర్మిల , లోకేష్ వరకూ పాదయాత్రలు చేశారు. వారు పాదయాత్రలు చేసినప్పుడల్లా మంచి ఫలితాలు సాధించారు. అయితే షర్మిల మాత్రం రెండు సార్లు పాదయాత్రలు చేసినా ప్రయోజనం పొందలేకపోయింది.


### అందరికీ కలసి రాని పాదయాత్రలు

అయితే అది అందరికీ వర్కవుట్ అయ్యే సూచనలు లేవు. షర్మిల తెలంగాణ మొత్తం పాదయాత్ర చేశారు కానీ.. కనీసం తనకైనా డిపాజిట్ వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించి .. తర్వాత కాంగ్రెస్ లో విలీనం అయిపోయారు. బీజేపీ నేత బండి సంజయ్ కూడా విడతల వారీగా పాదయాత్ర చేశారు కానీ కీలక సమయంలో ఆయనను టీ బీజేపీ చీఫ్ పదవి నుంచి తప్పించడంతో పాదయాత్ర ఆగిపోయింది. బీజేపీ కూడా మంచి ఫలితాలు అసెంబ్లీ ఎన్నికల్లో సాధించలేకపోయింది. ఏపీలో నారా లోకేష్ చేసిన యవగళం పాదయాత్ర టీడీపీకి అధికారాన్ని దగ్గర చేసిందని అనుకోవచ్చు.

### కేటీఆర్ పాదయాత్ర బెటర్ అనే ఆలోచనలో బీఆర్ఎస్ క్యాడర్

ప్రస్తుతం బీఆర్ఎస్ ఉన్న గడ్డు పరిస్థితుల్లో కేటీఆర్ కూడా పాదయాత్ర చేయాలని ఆ పార్టీ క్యాడర్ కోరుకుంటోంది. పాదయాత్రలు చేస్తే మంచి ఫలితాలు వచ్చిన చరిత్ర ఉండటంతో కేటీఆర్ కూడా అదే తరహాలో పాదయాత్ర చేస్తే బాగుంటుందని బీఆర్ఎస్ క్యాడర్ ఆలోచన. అందుకే ఆయనపై ఒత్తిడి పెంచేందుకు సోషల్ మీడియా ద్వారా ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. కానీ ఇప్పుడే అలాంటి ప్రయత్నాలు చేయలేమని.. ఎన్నికలకు ఏడాది లేదా ఏడాదిన్నర ముందు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. ప్రస్తుతం కవిత బెయిల్ పిటిషన్లపై ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై కేటీఆర్ న్యాయనిపుణులతో చర్చలు జరుపుతున్నారు.

## బెయిల్ విషయంలో కవితకు మళ్లీ ఎదురు దెబ్బ..కోర్టు ఏం చెప్పిందంటే...?




**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 8:** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జైలు నుంచి బయటపడే ప్రయత్నాన్ని కోర్టు మరోసారి వాయిదా వేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న కల్వకుంట్ల కవితకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని ఆమె తరపు లాయర్లు సోమవారం మరోసారి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఈనెల 11వ తేది వరకు సీబీఐ కోర్టుకు గడువు ఇచ్చింది. నిర్ణీత సమయంలో దర్యాప్తు చేయలేదని .. గురువారం లోగా దీనిపై వివరణ ఇవ్వాలని కోర్టు తెలిపింది. ఈబెయిల్ పిటిషన్ పై తుది తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది ఢిల్లీ అవెన్యూ కోర్టు. జుడిషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తి 60 రోజులు లేదా 90 రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని లేని పక్షంలో వాళ్లు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దరఖాస్తు చేసుకోవచ్చు. దీని ఆధారంగానే కవిత తరపు లాయర్లు బెయిల్ పిటిషన్ వేశారు. కాగా...బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాదాపు నాలుగు నెలలుగా తీహార్ జైలులో ఉంటున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి కస్టడీకి తీసుకున్నారు. ఇందులో భాగంగానే కవిత సుమారు 100 రోజులకుపైగా తీహార్ జైలులో ఉన్నారు.లిక్కర్ స్కాం కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని గతంలో పలుమార్లు ప్రయత్నించినప్పటికి ఫలితం లేకపోయింది. తాజాగా కవిత తరపున లాయర్లు కీలకమైన అంశాన్ని బెయిల్ పిటిషన్ లో పొందుపరుస్తూ డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని కోరారు. లిక్కర్ కేసులో సీబీఐ నిర్ణీత సమయంలో దర్యాప్తు పూర్తి చేయని కారణంగా ఆమెకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని కోరడం జరిగింది. దీనిపై కోర్టు విచారణ జరిపి తుది తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది.

## రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ: సీఎం రేవంత్?రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీకి వేగంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు 1, 2 రోజు ల ముందే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సూచించారు. వాటిని పరిశీ లించి 24 గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ పై సమీక్ష నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఇందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. సమావేశంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు తరహాలో బోర్డును ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై చర్చ జరిగింది. మీటింగ్ హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని నిర్ణయం తీసుకున్నారు సీఎం రేవంత్. స్కిల్ యూనివర్సిటీలో ఏయే కోర్సులుండాలి, ఎలాంటి కరిక్యులమ్ ఉండాలో అధ్యయనం చేయాలని చెప్పారు. ప్రజలకు అధునాతన పరిజ్ఞానం అందించేలా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమన్నారు సీఎం రేవంత్. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున, ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని అధికారులు, పారిశ్రామికవేత్తలకు సూచించారు సీఎం రేవంత్. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా?... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. ఈ యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా ఉంటుందని తెలిపారు.

మిగతా..

## సహించేది లేదు.. సోషల్ మీడియా ఘటనపై మంత్రి సీతక్క ఆగ్రహం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** సోషల్ మీడియాలో ఓ చిన్నారి పై కొందరు యవకులు జుగుప్సాకరమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన ఘటనపై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇలాంటి ఘటనలను సహించేది లేదని స్పష్టం చేసారు. చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సీతక్క, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారని మంత్రి తెలిపారు. తండ్రి, చిన్నారి కూతురు మధ్య ఉండే ప్రేమానురాగాలపై సోషల్ మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నిందితులను వదిలి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. చౌకైన హాస్యం కోసం కుటుంబ బాంధవ్యాలను, మానవ సంబంధాలను అపహాస్యం చేస్తూ సోషల్ మీడియాను దుర్వినియోగ పరుస్తున్న అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట పడేలా చట్ట పరంగా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు మంత్రి సీతక్క.



## వైఎస్ఆర్‌కు ఘన నివాళి..
## జగన్, షర్మిలతో తల్లి విజయమ్మ నివాళులు





**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 8:** వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్ జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ?దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు కడప జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని ఇచ్చారు.' వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు తమకు పండుగ రోజని.. అలాగే కోట్లాది కుటుంబాలు ఇవాళ మహానేతను జాపకం చేసుకుంటున్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రాజన్న పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం తమకు శిరోధార్యం అని కీర్తించారు. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో చూపిన ధైర్యసాహసాలు తమకు మార్గం అని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా చివరివరకూ తాము కృషి చేస్తామని తెలిపారు.

## పోలీస్ కస్టడిలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి కొనసాగుతున్న విచారణ..



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 8:** సార్వత్రిక ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున హింస చోటు చేసుకుంది. దీనిపై అటు భారత ఎన్నికల సంఘం, ఇటు కోర్టులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే దాడులకు పాల్పడిన వారిని గుర్తించి పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఈవిఎం ధ్వంసంతో పాటు రెండు హత్యాయత్నం కేసులను పోలీసులు నమోదు చేశారు. రెండు హత్యాయత్నం కేసుల్లో పిన్నెల్లికి మాచర్ల కోర్టు రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన జిల్లా జైల్లో ఉన్నారు. అయితే పిన్నెల్లిని కస్టడికి ఇవ్వాలంటూ పోలీసులు కోర్టును ఆశ్రయించగా రెండు రోజుల పాటు కస్టడికి కోర్టు అనుమతి ఇచ్చింది.రెండు హత్యాయత్నం కేసుల్లో రెండు రోజుల పాటు పోలీస్ కస్టడికి అనుమతించిన కోర్టు జిల్లా జైల్లోనే విచారించాలని ఆదేశించింది. విచారణ సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని సూచించింది. ఈ నెల 8, 9 తేదిల్లో విచారణ కొనసాగుతోంది. ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకూ పోలీసులు పిన్నెల్లిని విచారించనున్నారు. మధ్యాహ్నం గంటపాటు లంచ్ బ్రేక్ ఇచ్చారు.

## ఈ నెల 18 నుంచి డీఎస్సీ పరీక్షలు యథాతథం: తెలంగాణ విద్యాశాఖ




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు యథాతథంగా ఉంటాయని తెలంగాణ విద్యాశాఖ సోమవారం వెల్లడించింది. ఈ నెల 18వ తేదీ నుంచి ఆగస్ట్ 5 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ నెల 11 సాయంత్రం ఐదు గంటల నుంచి హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపింది. డీఎస్సీని వాయిదా వేయాలని కోరుతూ పలువురు అభ్యర్థులు ఇటీవల నిరసనకు దిగారు. హైదరాబాద్‌లోని విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. దాంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. వరుసగా పోటీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో చదువుకోవడానికి సమయం సరిపోదని అభ్యర్థులు అంటున్నారు. అయితే డీఎస్సీ యథాతథంగా నిర్వహించనున్నట్లు నేడు విద్యాశాఖ ప్రకటించింది.

## ప్లాస్టిక్ వినియోగం తగ్గాలి..
## పిఠాపురం నుంచే ప్రయోగం..ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 8:** ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నాయి.. కానీ, ఆచరణలో అనుకున్నస్థాయిలో మాత్రం ముందడుగు పడడం లేదు.. అయితే, ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలుచేశారు.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా కార్యాచరణకు దిగనున్నారు.. దానిని తన సొంత నియోజకవర్గం పిఠాపురం నుంచే ఆచరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలని సూచించారు పవన్ కల్యాణ్.. మన వేడుకలు.. ఉత్సవాల్లో పర్యావరణ హిత వస్తువులను వాడడం మేలన్నారు.. వినాయక చవితి వేడుకల్లోనూ మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపరుతో చేసిన కవర్లతో ఇవ్వొద్దన్నారు.. ప్రసాదాలను ప్లాస్టిర్ కవర్లల్లో కాకుండా తాటాకు బుట్టలు.. ఆకుల దొన్నెలతో వాడాలి. ఈ తరహా ప్రయోగం పిఠాపురం ఆలయాల్లో ప్రయోగత్మాకంగా చేపడతాం అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సిద్ధమైన ప్రభుత్వం.. పూర్తిస్థాయి బడ్జెట్ లేనట్టే..!?




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 8:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలకు సిద్ధమవుతోంది.. ఈ నెల 22వ తేదీ లేదా ఆ తర్వాత తేదీల్లో ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేలా కసరత్తు చేస్తున్నారు.. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడం కష్టమని ఆర్థిక శాఖ భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.. దీంతో, ప్రస్తుతమున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్టును కొనసాగిస్తూ ఆర్డినెన్స్ తెచ్చే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది.. మరో నాలుగు నెలల పాటు ఓటాన్ అకౌంట్ కోసం ఆర్డినెన్స్ తేవాలని ఆర్థిక శాఖ భావిస్తున్నట్టుగా చర్చ సాగుతోంది.. ఆర్థిక వెసులుబాటు.. వివిధ శాఖల్లోని ఆర్థిక పరిస్థితిపై క్లారిటీ రావడానికి మరో రెండు నెలల సమయం పడుతుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది.. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి బడ్జెట్ ఇప్పుడే ప్రవేశపెట్టడం కష్టమని.. అందుకే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కొనసాగింపుపై సమాలోచనలు చేస్తున్నారట.. అయితే, ఏపీ ఆర్థిక పరిస్థితిపై క్లారిటీ వస్తే సెప్టెంబర్‌లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టొచ్చని ఆర్థిక శాఖ భావిస్తున్నట్టుగా సమాచారం.. ఇప్పుడు మాత్రం.. ఆర్డినెన్స్ పెట్టాలనే ప్రతిపాదనకు ప్రభుత్వ పెద్దల ఆమోదం కోసం ఆర్థిక శాఖ ఎదురుచూస్తోందని తెలుస్తోంది.కాగా, ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత.. మొదటి అసెంబ్లీ సమావేశాలు జరిగిన విషయం విదితమే.. ఈ సెషన్ లో ఎమ్మెల్యేగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, వైసీపీ అధినేత వైఎస్ జగన్, శాసన సభకు ఎన్నికైన ఎమ్మెల్యేలంతా ప్రమాణస్వీకారం చేశారు.. ఆ తర్వాత స్పీకర్ ఎన్నిక జరిగిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం.. రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** ఫీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేయించండి. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు.అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్‌వోసీ జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలా మంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు. కానీ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇండ్లను ఈ రోజు కూలగొట్టించాడు అని కేటీఆర్ మండిపడ్డారు.

## చేతిలో తల్వార్‌తో స్టేజ్ పై స్టెప్పులేసిన జగ్గారెడ్డి....
### సంగారెడ్డిలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు..



**ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి, జూలై 8:** చేతిలో తల్వార్‌తో డీజే టిల్లు పాటకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్టేజ్ పై స్టెప్పులేసారు. స్టేజ్ పై టిల్లు పాటకు స్టేప్పులు వేస్తూ అభిమానులతో ఆనందంగా జగ్గారెడ్డి గడిపారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి, ఆయన కుమార్తె జయారెడ్డి ఆదివారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి నుంచి మదీనా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా నల్సాబ్ గడ్డలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా, సీఎస్ఐ చర్చి, మదీనాలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ర్యాలీలో జగ్గారెడ్డితో సెల్ఫీలు దిగేందుకు కార్యకర్తలు పోటీ పడ్డారు. అదేవిధంగా జగ్గారెడ్డిని దారి పొడవునా శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా ఆయన పుట్టినరోజు సందర్భంగా పట్టణమంతా ఫ్లెక్సీలతో నిండిపోయింది. డీజే సౌండ్‌లు, బాణాసంచా కాల్చుతూ ర్యాలీ నిర్వహించారు.

## ఫీర్జాదిగూడ మున్సిపాలిటీలో కూల్చివేతలు...ఈటల మండిపాటు ..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** ఫీర్జాదిగూడ మున్సిపాలిటీలో కూల్చివేతలపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఫీర్జాదిగూడ మున్సిపాలిటీలోని పర్వతపురంలో కూల్చివేతలు అక్రమమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులపై కేసులు పెట్టాలని.. కూల్చిన ఇళ్లకు పరిహారం, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని ఈటల పేర్కొన్నారు. ఈ భూముల విషయంలో దమ్ముంటే ప్రభుత్వం విచారణ జరపాలని ఎంపీ సవాల్ విసిరారు. పేద మధ్య తరగతి వారు రూపాయి రూపాయి పోగు చేసి కొనుక్కున్నారని.. అన్ని అనుమతులు తీస్కొని ఇల్లు కట్టుకుంటే కూలగొట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదల ఇళ్లు కుల్చివేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆనాడు అనుమతులు అధికారులే ఇచ్చారు.. ఈనాడు వచ్చి కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అయినా, రేవంత్ ప్రభుత్వం అయినా పేదలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. గంజాయి అమ్మేవాళ్ళను ఆపే తెలివి లేదు కానీ వందల మంది పోలీసులను వేసుకొని పేదల ఇళ్లు కూలగొట్టడానికి వెళ్లారంటూ ఎద్దేవా చేశారు. గతంలో ఇలాంటి చర్యలకు పాల్పడితేనే కేసీఆర్ ఓడిపోయారన్నారు. ఒళ్లు వంచి కష్టపడి కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని.. కేసీఆర్ మీద వ్యతిరేకతతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. రెవెన్యూ మంత్రికి తెలియకుండానే రెవెన్యూ అధికారులు పేదల ఇళ్లు కూల్చారంటూ ఆగ్రహించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
మంగళవారం 09 జులై2024


# ఫ్లాట్ గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్ , జూలై 8:**దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్ గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలతో ఈ ఉదయం మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అయితే ఇంట్రాడేలో కాస్త కోలుకున్నాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 36 పాయింట్లు కోల్పోయి 79,960కి పడిపోయింది. నిఫ్టీ 3 పాయింట్లు నష్టపోయి 24,320 వద్ద స్థిరపడింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:ఐటీసీ (2.27%), హిందుస్థాన్ యూనిలీవర్ (1.55%), నెస్లే ఇండియా (1.14%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (0.92%), టాటా మోటార్స్ (0.87). టాప్ లూజర్స్:టైటాన్ (-3.54%), అదానీ పోర్ట్స్ (-1.65%), టాటా స్టీల్ (-1.40%), ఏసియన్ పెయింట్స్ (-1.31%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-1.21%).

## మటన్ ఎంత పని చేసిందంటే.... కూరొండలేదనీ చెరువులో దూకిన భర్త! పోలీసుల ఎంట్రీతో...?



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 8:**తెలుగు వారు భోజన ప్రియులు. నచ్చిన వంటకాన్ని క్షణాల్లో తయారు చేసుకుని, కడుపారా ఆరగించడం ఎందరికో అలవాటు. ఇక ఆదివారం వచ్చిందంటే ప్రతి ఇంట్లో నాన్ వెజ్ వంటకాల ఘుమఘుమలు ముక్కు పుటాలను ఎగరేస్తాయి. కొందరు చికెన్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తే.. మరికొందరేమో కాస్త ధర ఎక్కువైనా పర్లేదు మటన్ మాత్రమే కావాలంటూ పట్టుబడతారు. అయితే తాజాగా ఓ భర్త ముచ్చటపడి ఆదివారం నాడు కిలో మటన్ తీసుకొచ్చాడు. భార్యతో రుచిగా వండించుకుని హాయిగా తినేద్దామని భావించాడు. అయితే తమ ఆర్థిక స్తోమత అతంగా మాత్రంగానే ఉంటే అధిక ధర తగలేసి మటన్ కొని తీసుకొస్తావా? అంటూ ఆ ఇంటి ఇల్లాలు భర్తపై కస్సుబుస్సులాడింది. దీంతో భార్యభర్తలు గొడవ పడ్డారు. తీవ్ర మనస్తాపం చెందిన పతి దేవుడు ఇక బతికుండటం దండగని చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విచిత్ర ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు..బాచుపల్లిలోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన సాయిని నరేశ్, రాణి దంపతులు ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. నరేశ్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, రాణి కూలి పనుల కెళ్తూ కాపురం జరుపుతున్నారు. దీంతో నిన్న ఆదివారం కావడంతో నరేశ్ మటన్ కొని తీసుకొచ్చాడు. అయితే తమ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటే.. ఏ మాత్రం ముందు వెనుక ఆలోచించకుండా నరేశ్ అధిక ధర దారపోసి మటన్ తీసుకు రావడం రాణికి సుతారం నచ్చలేదు. దీంతో మటన్ ఎందుకు తెచ్చావని రాణి భర్తతో గొడవపడింది. ఈ విషయంపై రాణి, నరేశ్ కొద్ది సమయం వాదులాడుకున్నారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన నరేశ్ అక్కడి నుంచి నేరుగా సమీపంలోని బైరుని చెరువు వద్దకు వెళ్లాడు.అనంతరం నడుముకు పెద్దరాయి కట్టుకుని చెరువులోకి దూకబోయాడు. ఇంతలో స్థానికులు అక్కడికి వచ్చి అతడిని అడ్డుకోవడంతో గండం తప్పింది. అనంతరం దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి వచ్చిన కానిస్టేబుల్ సత్యపాల్‌రెడ్డి చెరువులోకి దిగి నరేశ్‌ను ఒడ్డుకు తీసుకొచ్చి, పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం రాణిని కూడా స్టేషన్కు పిలిపించి దంపతులిద్దరికి సర్దిచెప్పేయత్నం చేశారు. వారిద్దరికీ కౌన్సెలింగ్ నిర్వహించి ఇంటికి పంపించారు.

## వీడు మనిషి కాదు.. డైనోసరే...! కొండ చిలువను ఉప్పూకారం చల్లి.. కూరొండేశాడు..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8:**ప్రపంచవ్యాప్తంగా రకరకాల సంస్కృతులు, రకరకాల ఆహార అలవాట్లు ఉన్నాయన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో విభిన్న ఆహార ప్రాధాన్యతలు కలిగిన వ్యక్తులను పలుమార్లు సామాజిక మాధ్యమాల్లో చూసే ఉంటారు. ఎవడి గోల వాడిదని చూసిన వారంతా అనుకుంటారు. కానీ ఓ వ్యక్తి మాత్రం ఏకంగా 12 అడుగుల కొండ చిలువను.. కూర వండేశాడు. అతను వండిన విధానం, అదీ చూస్తే కడుపుతో డోకు పుట్టేలా ఉంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది.ఈ వీడియోలో ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ 12 అడుగుల కొండచిలువను.. ఏమాత్రం శుభ్రం చేయకుండా బాగా ఉప్పుకారం, మసాలా దట్టించి.. సలసల కాగే నూనెలో వేసి, డీప్ ఫ్రై చేయడం కనిపిస్తుంది. దీంతో పాము రంగు నారింజ నుంచి నలుపుకు మారడాన్ని వీడియోలో చూడొచ్చు. అనంతరం కొండచిలువ లోపలి పేగులను అయినా తొలగించాకుండా అలాగే ముక్కలు చేసి, రకరకాల కూరగాయలు వేసి కూర చేశాడు. దీనిని ఆహారం ప్లేట్‌లో వడ్డించుకుంటూ వీడియోలో కనిపించాడు.

## ప్రేమతో పెంచిన పెంపుడు కుక్కకు దశదిన కర్మ..!...ఊరంతా భోజనాలు..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8:**పెంచిన ప్రేమతో పెంపుడు మరణాన్ని తట్టుకోలేకపోయింది ఒక కుటుంబం. ఇల్లు ఇళ్లంతా కన్నీళ్లు పెట్టుకుంది. కన్నీరుమున్నీరుగా ఏడుస్తూనే ఆ కుక్కకు అంత్యక్రియలు నిర్వహించింది. అల్లారుముద్దుగా పెంచుకున్న పెంపుడు కుక్క మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. ఆ పెంపుడు కుక్కకు అంతిమ సంస్కారాలు నిర్వహించడమే కాకుండా, దశదిన కర్మ కూడా జరిపించారు. బంధుమిత్రులను పిలిపించి భోజనాలు పెట్టించారు. కుక్కకు అంతిమ సంస్కారాలు దశదినకర్మ నిర్వహించడం చూసి ఊరంతా నివ్వెర పోయారు. ఈ విచిత్ర సంఘటన హనుమ కొండ జిల్లా దర్గా కాజీపేటలో జరిగింది.స్థానికంగా నివాసం ఉంటున్న గుండాల వెంకటేష్ కుటుంబం కొద్ది రోజులుగా ఓ కుక్కను పెంచుకుంటున్నారు. అనారోగ్యం బారిన పడిన ఈ పెంపుడు కుక్క పదిరోజుల క్రితం మృతి చెందింది..కుటుంబ సభ్యుడిగా పెరిగిన కుక్క మృతి చెందడంతో ఇంటిల్లిపాది తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుక్కకు అంతిమ సంస్కారాలు నిర్వహించి దానిపై వారికున్న ప్రేమను చాటుకున్నారు. అంతిమ సంస్కారాలు నిర్వహించి చేతులు దులుపుకోలేదు.. మనిషి చనిపోతే ఎలా దశదినకర్మ నిర్వహించి పిండ ప్రధానం చేస్తారో.. ఈ పెంపుడు కుక్కకు కూడా అదే విధంగా దశదిన కర్మ కార్యక్రమాలు నిర్వహించారు.దశదిన కర్మ నిర్వహించి బంధువులు, జంతు ప్రేమికులను ఆహ్వానించి సహపంక్తి భోజనాలు పెట్టించారు. పెంపుడు కుక్క పై ఈ కుటుంబం చూపిన మమకారాన్ని చూసి ప్రతి ఒక్కరూ నివ్వేరపోయారు..ఆ పెంపుడు కుక్కకు నిర్వహించిన అంతిమ సంస్కారాలు, దశదశ కర్మ నిర్వహించిన తీరుపై స్థానికులలో చర్చనీయాశంగా మారింది.

## సూపర్ బంపర్ జాబ్ ఆఫర్.... బ్యూటీ గర్ల్స్ ను ప్రెగ్నెంట్ చేస్తే రూ.10వేలు..! ...ట్విస్ట్ ఏందంటే.....?




**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 8:**సూపర్.. బంపర్.. అద్భుతమైన జాబ్ ఆఫర్.. ఏం లేదు.. అందమైన అమ్మాయిలను ప్రెగ్నెంట్ చేయడమే.. పెళ్లయి చాలా కాలమైనా సంతానం కలగని మహిళలను గర్భం దాల్చేలా చేస్తే.. రూ.10వేలు రివార్డు ఇస్తాం.. అంటూ అమాయకుల నుంచి డబ్బులు దండుకునేందుకు మోసగాళ్లు మరో కొత్త పంథాలో బరితెగించారు.. ఆన్‌లైన్ మోసం రోజు రోజుకో కొత్త దారి వెతుకుతోంది. మోసానికి కాదేదీ అనర్హం అన్నట్టు.. దుండగులు అన్నీ దారుల్లోనూ దోపిడికి పాల్పడుతున్నారు. తాజాగా.. గర్భవతులను చేయాలంటూ దుండగులు సోషల్ మీడియా వేదికలుగా ఉద్యోగ ప్రకటన ఇచ్చారు. ఇంకేముందు కొందరు అద్భుతమైన ఆఫర్ అంటూ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.. ఇంకేముంది. రూ.750 ఫీజుతో మొదలయ్యే దోపిడి.. వేలు.. లక్షల్లో దండుకునే వరకు వెళ్లింది..ఈ షాకింగ్ సైబర్ క్రైమ్ ఘటన హర్యానాలోని నుహ్ జిల్లాలోని మేవాత్‌లో వెలుగులోకి వచ్చింది.. మహిళలను గర్భవతిని చేస్తామని ప్రకటనలు ఇచ్చి మోసం చేసే ముఠాను సైబర్ పోలీసులు బట్టబయలు చేశారు. ఈ ముఠాలోని ఇద్దరు మోసగాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియాలో ప్రకటనలు ఇస్తూ ఈ నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు.హర్యానాలోని మేవాత్‌లో దుండగులు కేవైసీ, ఓలెక్స్, టట్లు లాంటి దోపిడి తరహాలో విభిన్నమైన ప్రకటన చేశారు. దీంతో కొందరు మోసపోయి.. ఈ ప్రకటనపై ఫిర్యాదు చేశారు.. ఈ ఫిర్యాదును అందుకున్న నూహ్ జిల్లా సైబర్ స్టేషన్ పోలీసులు ఇద్దరు మోసగాళ్లను అరెస్ట్ చేశారు. ఈ ప్రకటన చూసి పోలీసులే అవాక్కయ్యారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పటి వరకు వివిధ రకాల ఉద్యోగాల కోసం చాలా ప్రకటనలు వెలువడ్డాయి.. కానీ.. మొదటి సారిగా, షాకయ్యే ఉద్యోగ ప్రకటనను మేము చూశాము. అసలే మోసగాళ్లు పెళ్లయి చాలా కాలమైనా సంతానం కలగని ఇలాంటి మహిళలను గర్భవతులను చేసేందుకు ఈ ప్రకటన చేశారు. అందమైన మహిళల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మోసగాళ్లు వారిని గర్భవతిని చేసిన వ్యక్తికి రూ.10 వేలు రివార్డు ఇస్తామని ప్రకటించారు.. అంటూ పోలీసులు తెలిపారు..

### రిజిస్ట్రేషన్‌తో ఈ మోసం మొదలవుతుంది.. ఆ తర్వాత

ఇందుకోసం యువత సులువుగా ప్రభావితమై ఉచ్చులో చిక్కుకునేలా మోసగాళ్లు షరతు పెట్టారు. ఈ ప్రకటన చూసి అందులో ఇచ్చిన నంబర్‌కు ఫోన్ చేయగానే సెక్యూరిటీ పేరుతో మోసగాళ్లు రూ.750 డిమాండ్ చేసేవారు. రిజిస్ట్రేషన్ సాకు చూపి మోసగాళ్లు యువతను రకరకాలుగా మోసం చేసి వారి నుంచి లక్షల రూపాయలు దండుకున్నారు. ఇలాంటి ఫిర్యాదును స్వీకరించిన నూహ్ సైబర్ పోలీస్ స్టేషన్ ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసింది.

### అస్సాం.. మహారాష్ట్ర నుండి కొనుగోలు చేసిన సిమ్ కార్డులతో..

ఈ నిందితులను పాల్వాల్‌లోని హతిన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బురాకా నివాసి ఇజాజ్, నుహ్ జిల్లాలోని పింగవాన్ నివాసి ఇర్షాద్‌గా గుర్తించారు. నిందితుల నుంచి రెండు మొబైల్ ఫోన్లు, నాలుగు సిమ్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రెండు సిమ్ కార్డులు మహారాష్ట్ర నుంచి, రెండు అసోం చిరునామా నుంచి కొనుగోలు చేశారు. నాలుగుకు పైగా ఫేస్‌బుక్ ఖాతాలను కూడా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హర్యానాలో ఇలాంటి మోసం జరగడం ఇదే మొదటిది. నిందితులు ఏడాది కాలంగా ఇదే తరహాలో నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పదుల సంఖ్యలో ప్రజలు వారి బారిన పడ్డారని.. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం కూడా ఇదే తొలిసారని పోలీసులు తెలిపారు.

## అలా చేశారో విధ్వంసమే.. సౌత్ కొరియాకు కిమ్ సోదరి వార్నింగ్..!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8:**ఉత్తర, దక్షిణ కొరియా దేశాల మధ్య ఉద్రిక్తతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలు చేస్తూ.. తమ సైనిక బలాన్ని ప్రదర్శిస్తున్నాయి. పొరుగు దేశాన్ని భయాందోళనలకు గురి చేసేందుకు ట్రై చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సౌత్ కొరియా లైవ్ ఫైర్ డ్రిల్స్ చేసింది. నార్త్ కొరియా సరిహద్దులకు సమీపంలోని తమ దీవులలో ఈ డ్రిల్స్ చేయడం తీవ్ర ఆందోళనకు దారి తీసింది. దీనిపై నార్త్ కొరియా సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ తాజాగా రియాక్ట్ అయ్యింది. బార్డర్లో సైనిక విన్యాసాలు చేపట్టడం.. తమ సార్వభౌమాధికారానికి భంగం కలిగించడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. తమను రెచ్చగొడితే కనీవినీ ఎరుగని రీతిలో విధ్వంసం సృష్టిస్తామని హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ కొరియా డ్రిల్స్‌కు జవాబు చెప్పే పనిలో తమ సైనిక బలగాలు బిజీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు కిమ్ యో జాంగ్ స్టేట్ మెంట్ ను ఉత్తర కొరియా అధికారిక న్యూస్ ఏజెన్సీ మీడియాకు రిలీజ్ చేసింది.అయితే, ఇటీవలి కాలంలో రెండు కొరియా దేశాల మధ్య బెలూన్ వార్ జరిగింది. భారీ బెలూన్లలో చెత్త మూటలు కట్టి తమ పొరుగు దేశంలోకి పంపాయి. దక్షిణ కొరియా ఈ బెలూన్లతో పాటూ బార్డర్ లో భారీ లౌడ్ స్పీకర్లను పెట్టి పాప్ మ్యూజిక్ ప్లే చేసింది. నార్త్ కొరియాకు వ్యతిరేకంగా ముద్రించిన పాంప్లెట్లతో కూడిన బెలూన్లకు కట్టి ఆ దేశంలో వదిలిపెట్టింది. ఈ చర్యలను కిమ్ జోంగ్ ఉన్ ఆగ్రహంతో ఇటీవల వరుసగా క్షిపణి ప్రయోగాలు చేస్తున్నాడు.

## దెయ్యంపట్టిందంటూ.. మూడేళ్ల బాలిక ప్రాణం తీసిన తాంత్రికురాలు..



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 8:**ఉత్తర్ ప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో మూడేళ్ల బాలికను.. ఓ మహిళా తాంత్రికురాలు పొట్టనబెట్టుకుంది. అనారోగ్యంతో ఉన్న బాలికను ఆ కుటుంబ సభ్యులు తాంత్రిక వద్దకు తీసుకువచ్చారు. బాలికను మూడు దెయ్యాలు ఆవహించాయని మహిళా తాంత్రిక తెలిపింది. వాటిని తొలగించేందుకు బాలికను బలంగా కొట్టడం ప్రారంభించింది. బాలిక రెండు అరచేతులను కాల్చేసింది. దీంతో బాలిక మృతి చెందింది. బాలిక జలుబుతో బాధపడుతుండగా.. వైద్యుడి వద్దకు తీసుకెళ్లకుండా.. మంత్రగత్తె వద్దకు తీసుకెళ్లారు కుటుంబీకులు.విషయం ఏమిటంటే.. సందీప్ అనే యువకుడు ఉత్తర్ ప్రదేశ్ లోని రమియాబెహడ్ మిజారియా గ్రామానికి చెందిన వాడు. అతడి 3 ఏళ్ల కూతురు మహికి జ్వరం వచ్చింది. దీంతో తన కుమార్తెను వైద్యుల దగ్గరు తీసుకెళ్లాడు. చికిత్స అనంతరం వైద్యులు పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. కానీ సందీప్ కుటుంబం ఓ మహిళా తాంత్రికురాలి వద్దకు బాలికన తీసుకెళ్లింది. మంత్రగత్తే బాలికను మూడు దెయ్యాలు పట్టుకున్నాయని.. చెప్పింది. మంత్రాన్ని ఉపయోగించి బాలికను రక్షిస్తానని మాయమాటలు చెప్పింది. కొంత డబ్బును కూడా కుటుంబీకుల నుంచి వసూలు చేసింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తాంత్రిక మహిళ మొదట మహిని కొట్టి, కాలిన కుండతో ఆమె రెండు అరచేతులను కాల్చింది. బాలిక ఎంత అరిచినా వినిపించుకోలేదు. చిత్రహింసల కారణంగా మహిని పరిస్థితి విషమించింది. దీంతో కుటుంబీకులు మళ్లీ బాలికను జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా మారడంతో లక్నోకు తరలించారు. ప్రైవేటు ఆస్పత్రిలో చూయించుకునే స్తోమత లేకపోవడంతో కుటుంబీకులు తిరిగి ఇంటికి వచ్చేశారు. సమాచారం అందుకున్న రమియాబెహర్ ఎస్ ఐ వీరేంద్ర సింగ్ తోటి పోలీసుల నుంచి విరాళాలు సేకరించి చికిత్స నిమిత్తం బాలికను లక్నో పంపించారు. అయినా బాలిక మృతి చెందింది. దీంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మహిళా తాంత్రికురాలిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## పూరీ బీచ్‌లో వాకింగ్ చేసిన రాష్ట్రపతి ముర్ము.. కీలక సందేశం..!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: ఒడిశా రాష్ట్రంలోని పూరీలో జగన్నాథ రథయాత్ర రెండో రోజు కొనసాగుతుంది. ఈ రథయాత్ర సందర్భంగా పూరీకి వెళ్లిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. పూరీ బీచ్‌లో మార్నింగ్ వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా.. జీవిత సారాంశంతో మనల్ని సన్నిహితంగా ఉంచే.. మనం ప్రకృతిలో భాగమని గుర్తు చేసే ప్రదేశాలు ఉన్నాయని ఆమె బీచ్ గురించి ఎక్స్ వేదికగా ట్విట్ చేసింది. పర్వతాలు, అడవులు, నదులు, సముద్ర తీరాలు మనస్సును ఆకర్షిస్తాయన్నారు. ఈ రోజు సముద్ర తీరం వెంట నడుస్తుంటే, పరిసరాలతో ఒక కలయికను అనుభవించాను అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆ అలల గర్జన, అపారమైన నీటి విస్తీర్ణం, ఇది ఒక ధ్యాన అనుభవం అని ద్రౌపది ముర్ము తెలిపారు.కాగా, శ్రీ జగన్నాథ్‌ని దర్శనం చేసుకున్నప్పుడు, నేను ప్రగాఢ అంతర్గత శాంతిని అనుభవించాను అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. అలాంటి అనుభవాన్ని కలిగి ఉండటంలో నేను ఒంటరిగా లేను అని చెప్పారు. మన బిజీ వర్క్ తో ప్రకృతితో ఉన్న ఈ అనుబంధాన్ని కోల్పోతున్నామన్నారు. మానవజాతి ప్రకృతిపై పట్టు సాధించింది.. స్వల్పకాలిక ప్రయోజనాల కోసం ప్రకృతిని దోపిడీ చేస్తోంది.. దాని ఫలితం అందరూ చూడాల్సిందే అని రాష్ట్రపతి ముర్ము వెల్లడించారు.

## రష్యా పర్యటనలో ప్రధాని మోదీ...పుతిన్ ప్రత్యేక విందు..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8:**రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం రష్యా వెళ్లారు. మాస్కోలో ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయిన ప్రధాని, ఆయనతో పలు అంశాలపై చర్చించారు. దాదాపు ఐదేళ్లలో ప్రధాని మోదీ రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. 22వ భారత్-రష్యా ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడి ఆహ్వానం మేరకు ప్రధాని రెండు రోజుల పాటు రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసుకునేందుకు ఇరువురు నేతల మధ్య చర్చలు జరగాయి. అంతర్జాతీయ పరిస్థితులపైనా ఇరువురు నేతలు చర్చించనున్నారు. ఈ పర్యటనలో రష్యా-ఉక్రెయిన్ వివాదంపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగే అవకాశం ఉంది. రెండు దేశాల నుంచి శాంతి కోసం భారత్ పదే పదే విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉంటే.. రేపు మాస్కోలోని కేంద్రీయ విద్యాలయ నుండి 100 మంది భారతీయ సంతతి విద్యార్థులతో ప్రధాని మోదీ సంభాషించనున్నారు. అలాగే.. మాస్కోలోని ఎగ్జిబిషన్ వేదిక వద్ద రోసాటమ్ పెవిలియన్‌ను మోదీ సందర్శిస్తారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## నెట్టింట సెగలు రేపుతున్న తృప్తి డిమ్రి.. విక్కీ కౌశల్ సాంగ్ ప్రోమో వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8:** విక్కీ కౌశల్, యానిమల్ ఫేం తృప్తి డిమ్రి కాంబోలో వస్తున్న చిత్రం బ్యాడ్ న్యూజ్. ఆనంద్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో అమ్మి విర్క్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. నేహా ధూపియా కీలక పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ జులై 19న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో విక్కీ కౌశల్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఇందులో భాగంగా విక్కీ కౌశల్ రొమాంటిక్ ట్రాక్ జానమ్ సాంగ్ స్టిల్‌తోపాటు ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది.తృప్తి డిమ్రి హాట్ హాట్ లుక్‌లో కనిపిస్తూ నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ పాటలను జులై 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. పాపులర్ సింగర్, ర్యాపర్ కరన్ అజూలా, విక్కీ కౌశల్ కాంబోలో తొలిసారి వస్తున్న ఈ పార్టీ యాంథెమ్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మ్యూజిక్ అండ్ మూవీ లవర్స్.

**చూసి ముర్వాలే**





## పింక్ శారీలో మాల్వి మల్హోత్రా...అదిరేటి పోజులతో అందాల కనువిందు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: అందాల తార మాల్వి మల్హోత్రా అదిరిపోయే ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. పింక్ శారీలో అందాల కనువిందుతో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నాయి.



## రకుల్ అందాన్ని చూస్తే రెప్ప వేయగలరా ..భారతీయుడు 2 ప్రీ రిలీజ్‌లో గ్లామరస్ లేడీ ఫోటోలు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: కమల్ హాసన్ 'భారతీయుడు 2'లో సిద్ధార్థ్, రకుల్ జంటగా నటించారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్‌లో ఆమె ఈ డ్రస్‌లో ఆమె సందడి చేశారు.

## షర్ట్ విప్పేసిన హీరోయిన్.. లోపలేమీ లేకెండా శాన్వీ హాట్ షో



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: ఇప్పుడున్న పోటీలో సినీ రంగంలో హీరోయిన్లుగా రాణించడం అంటే చాలా కష్టం. అందుకే చాలా మంది అమ్మాయిలు కొన్ని సినిమాలు మాత్రమే చేసి కనుమరుగు అవుతున్నారు. కానీ, మరికొందరు మాత్రం సుదీర్ఘ కాలం పాటు ప్రభావాన్ని చూపిస్తున్నారు. అలాంటి వారిలో శాన్వీ శ్రీవాస్తవ ఒకరు. తాజాగా కొన్ని ఫోటోలు వదిలింది. వాటిని మీరే చూడండి.



## మంచు మనోజ్ కూతురు పేరేంటో తెలుసా..బారసాల ఫోటో వైరల్.. బాహుబలిలోని ఆ పేరుని..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8:** మంచు మనోజ్ భార్య మౌనిక ఇటీవల ఏప్రిల్ లో పండంటి కూతురుకి జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. మంచు వారింట్లో మహాలక్ష్మి పుట్టింది అని మనోజ్, మంచులక్ష్మీ ఈ విషయాన్ని తెలిపారు. అయితే ఇటీవల ఆ పాపకు బారసాల నిర్వహించి పేరు పెట్టారు. తాజాగా మంచు మనోజ్ స్వయంగా ఆ పాప పేరు తన సోషల్ మీడియా వెల్లడించాడు. మంచు మనోజ్ మౌనిక దంపతుల కూతురుకి 'దేవసేన శోభ' అనే పేరు పెట్టినట్టు అధికారికంగా వెల్లడించారు. ఆ పేరుతో పాటు బారసాల ఫంక్షన్ ఫకూడా షేర్ చేశారు. ఆ పాప ఉయ్యాలలో ఉండగా మంచు మనోజ్, మౌనికతో పాటు మోహన్ బాబు ఫ్యామిలీ కూడా ఉన్నారు. అలాగే మంచు మనోజ్, మౌనిక, కొడుకు ధైరవ్, కూతురు దేవసేన శోభ ఉన్న మరో ఫోటో కూడా షేర్ చేశారు. దీంతో ఈ ఫోటోలు వైరల్ అవ్వగా అభిమానులు, నెటిజన్లు ఈ జంటకు శుభాకాంక్షలు చెప్తూ పాపాయికి బ్లెస్సింగ్స్ అందిస్తున్నారు. అయితే దేవసేన శోభ అనే పేరుని సుబ్రహ్మణ్య స్వామి భార్య దేవసేన పేరు నుంచి తీసుకున్నామని, అలాగే శోభ అని దివంగత మా అత్తగారు శోభ నాగిరెడ్డి నుంచి తీసుకున్నామని తెలిపారు మనోజ్.
ఇక దేవసేన అనే పేరు పెట్టడంతో బాహుబలి సినిమాలో అనుష్క పేరు అని ప్రభాస్, అనుష్క అభిమానులు కూడా మురిసిపోతూ మనోజ్ కూతురి పేరుని వైరల్ చేస్తున్నారు.

## ప్యాంట్ విప్పి గ్లామర్ ట్రీట్ ..తెగించిన చీకటి గదిలో చితక్కొట్టుడు హీరోయిన్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: నిక్కి తంబోలి పేరు వినగానే తెలుగు ప్రేక్షకులకు గుర్తొచ్చే సినిమా చీకటి గదిలో చితక్కొట్టుడు. ఆ సినిమాతో తెలుగు భారీగా అభిమానులను సంపాందించుకొన్నది. ఆ తర్వాత తిప్పర మీసం లాంటి సినిమాల్లో నటించినా సక్సెస్ సాధించలేదు. అయితే తాజాగా సోషల్ మీడియాలో అర్ధనగ్న శృంగార దృశ్యాలతో నానా రచ్చ చేసింది.

## కమల్ హాసన్ వాయిస్‌ను దించేసిన బ్రహ్మానందం.. బ్రహ్మీ టాలెంట్‌కు ఆడియన్స్ ఫిదా..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8:** విశ్వనటుడు కమల్ హాసన్, అగ్ర దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'భారతీయుడు-2' చిత్రం ఈ నెల 12న వరల్డ్ వైడ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో భారతీయుడు-2 చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు కమల్ హాసన్, దర్శకుడు శంకర్, నిర్మాత సుభాస్కరన్, యువ హీరో సిద్ధార్థ్, సముద్రఖని, ఎస్‌జే సూర్య, బాబీ సింహా, హాస్యనటుడు బ్రహ్మానందం తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం వేదికపై ప్రసంగించారు. అయితే, కమల్ హాసన్ ఎదురుగానే బ్రహ్మానందం ఆయన్ని ఇమిటేట్ చేయడం గమనార్హం. ఇలా తనలో ఉన్న మరో టాలెంట్‌ను చూపించి అక్కడికి వచ్చిన ప్రేక్షకులను బ్రహ్మీ అలరించారు. కమల్‌హాసన్‌లా మాట్లాడిన బ్రహ్మానందం వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది."భారతీయుడు మొదటి భాగాన్ని హిట్ చేశారు. ఇప్పుడు రెండో పార్ట్‌తో సిద్ధమయ్యాను. ఈ సినిమా కోసం ఎక్కువ కష్టపడ్డాను. దక్షిణాది ప్రేక్షకులు నన్నెంతో ఆదరిస్తున్నారు. నాకు సంతోషంతో మాటలు రావడం లేదు. ఈ సినిమాను మీరంతా ఆదరిస్తే ఇంకాస్త సంతోషిస్తా. మీ కమల్ హాసన్" అని బ్రహ్మీ ఆయనలా మాట్లాడారు. ఈ స్పీచ్‌ను కమల్ కూడా ఎంజాయ్ చేయడం వీడియోలో కనిపించింది. ఇక కాలేజీలో చదువుకునే రోజుల్లో అందరూ ఎన్‌టీఆర్, ఏఎన్ఆర్‌లను ఇమిటేట్ చేస్తే తాను మాత్రం కమల్ వాయిస్‌ను మిమిక్రీ చేసేవాడినని అన్నారు. ఇటీవల ఆయన కూతురు, నటి శ్రుతి హాసన్ ముందు మిమిక్రీ చేస్తే 'నాన్నలానే మాట్లాడారు' అని కితాబు ఇచ్చారట. దాంతో తనలో ఇంకా కాన్ఫిడెన్స్ పెరిగిందని ఈ సందర్భంగా బ్రహ్మానందం గుర్తు చేశారు.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838